# ఆశీర్వదించి గెలిపిస్తే రుణం తీర్చుకుంటా



లవ్వాలలో గిరిజనులను ఓటు అభ్యర్థిస్తున్న బడే నాగజ్యోతి

- మీ సహకారంతోనే ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చా..
- అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తా..
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నాగజ్యోతి

తాడ్వాయి, నవంబర్ 20 : కాంగ్రెస్ మాటలు నమ్మితే గోసపడతామని, ప్రజల సహకారంతోనే రాజకీయాల్లోకి వచ్చానని, తనన గెలిపిస్తే రుణం తీర్చుకుంటానని బీఆర్ఎస్ ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి అన్నారు. మీఅందరి సహకారంతో ఎమ్మెల్యేగా గెలిచి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. మండలంలోని కొండపర్తి, లవ్వాల, కామారం, కన్నెపల్లి, కాల్వపల్లి, వెంగళాపురం, లింగాల గ్రామాల్లో సోమవారం నాగజ్యోతి ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా అయా గ్రామాల ప్రజలు తమ సమస్యలను ఆమె దృష్టికి తీసుకువచ్చారు. గిరిజన గూడాల్లో సమస్యలతో సతమతమవుతున్నామని, ఎమ్మెల్యే సీతక్క పట్టించుకోవడం లేదని వాపోయారు. అనంతరం నాగజ్యోతి మాట్లాడుతూ మూడో సారి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. అసైన్డ్ భూములపై పూర్తి స్థాయి హక్కులను కల్పించేందుకు సీఎం కేసీఆర్ ఈ అంశాన్ని మ్యానిఫెస్టోలో పొందుపర్చాడని తెలిపారు. సౌభాగ్య లక్ష్మి పథకం ద్వారా గృహిణులకు రూ.3వేల గౌరవ భృతిని చెల్లించనున్నట్లు తెలిపారు. రూ.400లకే గ్యాస్ సిలిండర్‌ను సైతం అందించనున్నట్లు తెలిపారు. సీఎం అభ్యర్థి ఎవరో తెలియని కాంగ్రెస్ నాయకులు ఆరు గ్యారెంటీల పేరుతో ఎన్నికల ప్రచారానికి వస్తున్నారని, వారి మాటలను నమ్మవద్దన్నారు. బీఆర్ఎస్ పార్టీనే ఆదరించాలని కోరారు. 24గంటల కరెంట్ కావాలో ? 3 గంటల కరెంట్ కావాలో ప్రజలు నిర్ణయించాలన్నారు. ఈ ప్రాంతానికి పోడు పట్టాలు ఇప్పించిన ఘనత కేసీఆర్‌దే అని అన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత విద్యుత్ ఉత్పత్తిని పెంచుకోగలిగిన విషయం గుర్తు చేశారు. తనను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎంపీపీ వాణిశ్రీ, సర్పంచ్‌లు శ్రీధర్, అరుణ, నాయకులు మల్లయ్య, శ్రీనివాస్‌రెడ్డి, ఇంద్రారెడ్డి, శివయ్య, నర్సయ్య, మనోజ్‌రెడ్డి, నవీన్, గోపాల్ రెడ్డి, చంద్రయ్య, నాగమ్మ, వంశీ, రోహిత్, రాము, సాయినాథ్, ప్రేమ్, చందు, సాంబయ్య, విజయ్, సలేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అధికారం కోసం కాంగ్రెస్ వంద అబద్ధాలు

### బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి

కృష్ణకాలనీ, నవంబర్ 20 : అధికారం కోసం కాంగ్రెస్ నాయకులు వంద అబద్ధాలు ఆడుతున్నారనీ బీఆర్ఎస్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి అన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, 4వ వార్డు ఇన్‌చార్జి బుర్ర రమేశ్ ఆధ్వర్యంలో సోమవారం భూపాలపల్లి ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి గెలుపు కోరుతూ భూపాలపల్లి మున్సిపల్ పరిధిలోని రాజీవ్ నగర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గండ్ర జ్యోతి ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ కారుగుర్తుకు ఓటువేసి బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ప్రజల వద్ద దొంగ ఏడుపులు ఏడుస్తుందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావుకు ఎస్సీ, ఎస్టీలంటే గిట్టదని, ఇటీవలే ఓ ఎస్టీ నాయకుడు పార్టీలో చేరడానికి పోతే అతడిని కనీసం తన పక్కన కూడా నిలబడనీయకుండా అవమాన పరిచాడని ఆరోపించారు. పేదలకు అండగా ఉంటున్న ఎమ్మెల్యే గండ్రను మరోసారి ఆశీర్వదించి గెలిపించాలని కోరారు.

#### సొంతగూటిలోకి ..

భూపాలపల్లి మున్సిపల్ పరిధిలోని 4వ వార్డుకు చెందిన ఆరుగురు బీఆర్ఎస్ నాయకులను ఇటీవల కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్‌లో ఉండలేమని, తిరిగి సోమవారం బీఆర్ఎస్‌లో గండ్ర జ్యోతి సమక్షంలో సొంతగూటికి చేరారు. బీఆర్ఎస్ 4వ వార్డు అధ్యక్షుడు కృష్ణమూర్తి, కో ఆప్షన్ మెంబర్ కమల, అర్బన్ మహిళా అధ్యక్షురాలు తిరుపతమ్మ, మహిళా నాయకులు పుష్ప, వాణి, స్వప్న, యూత్ అధ్యక్షుడు బుర్ర రాజు, శ్రీకాంత్ పటేల్, ముత్తు , ప్రేమ్, రాకేశ్, రమేశ్, పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారం చేస్తున్న గండ్ర జ్యోతి



అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి

## మరోసారి ఆదరించి ఆశీర్వదించండి..

### ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

శాయంపేట,నవంబర్ 20 : ఐదేళ్లలో ఎంతో అభివృద్ధి చేశానని, ఆదరించి మరోసారి ఆశీర్వదించాలని భూపాలపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి కోరారు. శాయంపేట, ఆరెపల్లి, మైలారం గ్రామాల్లో సోమవారం రాత్రి ఎమ్మెల్యే గండ్ర, జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతితో కలిసి రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ ఎత్తున జనం తరలివచ్చారు. మహిళలు గండ్రకు మంగళ హారతులు పట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ చేసిన అభివృద్ధి కళ్ల ముందు ఉందని కానీ ఏం చేయలేదని కొందరు కభోదులు మాట్లాడుతున్నారన్నారు. వెనుకే ఉంటూ వెన్నుపోటు పొడిచే కట్టప్పల వ్యవహారం ప్రజలు తేలుస్తారన్నారు. పార్టీలు మారాలనుకుంటే ఎన్నడో మారవచ్చని యుద్ధ రంగంలో వచ్చాక మారడం ధర్మమా ? అని ప్రశ్నించారు. కేసీఆర్ నేతృత్వంలో ఎంతో ప్రగతి జరిగిందన్నారు. సమైఖ్య రాష్ట్రంలో తెలంగాణ కరువు, కాటాకాలతో అల్లాడిపోయిందన్నారు. ఈ రోజు రైతుల ముఖాల్లో కరెంటుతో వెలుగులు వచ్చాయన్నారు. శాయంపేటలో రోడ్డు వెడల్పులో ఇండ్లు కోల్పోయిన వారికి అధికారంలోకి రాగానే ఇండ్లు మంజూరు చేస్తామన్నారు. పద్మశాలీ కులస్తులకు కమ్యూనిటీ భవనం నిర్మిస్తామన్నారు. చేనేత సంఘంలో యువతకు కొత్త సభ్యత్వాలను త్వరగా అందిస్తామన్నారు. ఇవన్ని ఎన్నడో జరిగేవని కానీ కొందరి స్వార్థం వల్ల ఆగిపోయాయన్నారు. గెలిచిన వెంటనే 108 వాహనం మండలానికి అందిస్తామన్నారు. ఓటర్లు ఆలోచించి కారు గుర్తుకు ఓటేసి తనను గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానన్నారు.

#### ప్రజలకు సేవకులుగా పని చేస్తున్నాం

##### జడ్పీచైర్‌పర్సన్ గండ్ర జ్యోతి

ప్రజలకు తాము సేవకులుగా పని చేస్తున్నామని జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి అన్నారు. సభలో ఆమె మాట్లాడుతూ ఇంకా అవసరమైన సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మిస్తామన్నారు. ఎమ్మెల్యే గండ్ర ఇచ్చిన మాట తప్పమన్నారు. శాయంపేటలో డబుల్ రోడ్డు, సెంట్రల్ లైటింగ్‌ను ఏర్పాటు చేసి ప్రజలకు సౌకర్యాలు కల్పించామన్నారు. గండ్ర వెంకటరమణారెడ్డిని గెలిపిస్తే అండగా ఉంటామన్నారు. ఎంపీపీ తిరుపతిరెడ్డి, ఏంఎంసీ వైస్ చైర్మన్ నందం, గట్ల విజయ్‌పాల్‌రెడ్డి, మండల అధ్యక్షుడు మనోహర్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రం అశోక్, వీ నారాయణరెడ్డి, ఉప సర్పంచ్ సుమన్, వీ చంద్రమౌళి, దాసరి సమ్మయ్య, రమేశ్, సర్పంచ్ రాజిరెడ్డి, ఏ సమ్మిరెడ్డి, మహేందర్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

## 100 శాతం ఓటు..

మంగపేట, నవంబర్ 20 : మండలంలోని రాజుపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు సోమవారం 100 శాతం ఓటు అనే అక్షర క్రమంలో కూర్చొని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రావుల భాస్కర్‌రావు, వీరనారాయణ, జమున మాట్లాడుతూ సామాజిక శాస్త్ర ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం నచ్చిన నాయకులను ఎన్నుకునేందుకు ప్రజలందరూ 100 శాతం ఓటింగ్‌లో పాల్గొనాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్, బానోత్ బాలాజీ, లక్ష్మీనారాయణ, రాజ్యలక్ష్మి, పావని, సుజాత, లావణ్య, మహాదేవి, అస్మా బేగం, రాచమల్ల సురేందర్ తదితరులు పాల్గొన్నారు.



100 శాతం ఓటు ఆకారంలో కూర్చున్న విద్యార్థులు

## అభివృద్ధి చేస్తా..

### ఇంటింటా ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం

దుమ్ముగూడెం, నవంబర్ 20 : అభివృద్ధి చేస్తా...ఆదరించి కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని భద్రాచలం బీఆర్ఎస్ అభ్యర్థి తెల్లం వెంకట్రావు ఓటర్లను కోరారు. సోమవారం మండల పరిధిలోని కోయనర్సాపురం, రామచంద్రునిపేట, చెరుపల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని వివరించడంతో పాటు బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించారు. రానున్న ఎన్నికల్లో తనకు ఓటేసి గెలిపిస్తే ఈ నియోజకవర్గంలో ప్రతిగ్రామాన్ని అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అన్నెం సత్యనారాయణమూర్తి, మండల కార్యదర్శి కణితి రాముడు, అధికార ప్రతినిధి జానీపాషా, వీరస్వామి, నాయకులు పాల్గొన్నారు.

# మహిళా సంక్షేమానికి బీఆర్ఎస్ కృషి

- ఆడబిడ్డలు గులాబీ పార్టీని దీవించాలి
- నాగజ్యోతి గెలుపునకు తోడుగా ఉండాలి
- ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి

ములుగు, నవంబర్ 20 (నమస్తేతెలంగాణ) : రాష్ట్రంలో మహిళల సంక్షేమానికి సీఎం కేసీఆర్ అనేక కార్యక్రమాలను చేపట్టి విజయవంతంగా అమలు చేస్తున్నారని, భవిష్యత్‌లో మరింత అండగా ఉండేందుకు పార్టీ అభ్యర్థి బడే నాగజ్యోతిని దీవించాలని ములుగు నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మ్యానిఫెస్టోలో సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ కార్యక్రమాలను ముందుంచారని పేర్కొన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని లీలా గార్డెన్‌లో కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలతో నిర్వహించిన ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మహిళా సంక్షేమం, సాధికారత, భద్రత కోసం పెద్దపీట వేస్తుందని తెలిపారు. మహిళలకు స్వయం ఉపాధి కోసం కుట్టు శిక్షణతో పాటు మిషన్లను సైతం అందిస్తుందన్నారు. రానున్న రోజుల్లో కాకతీయ టెక్స్‌టైల్ పార్కులో కుట్టు పని వచ్చిన వారికి ఉద్యోగ అవకాశాలు రానున్నాయని వివరించారు. ఇప్పటికే అనేక కంపెనీల ద్వారా 10వేల మందికి ఉపాధి లభించిందని, మరి కొన్ని రోజుల్లో లక్ష మంది వరకు ఉపాధి పొందబోతున్నారన్నారు. మహిళా సంఘాల ద్వారా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను సైతం ఏర్పాటు చేసి వారి ద్వారా తయారు చేసిన నిత్యావసర వస్తువులను వివిధ కంపెనీలకు ఎగుమతి చేసేలా ఉపాధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ములుగు నియోజకవర్గ ఎన్నికల బరిలో నాగజ్యోతిని సీఎం కేసీఆర్ దీవించి బీఆర్ఎస్ అభ్యర్థిగా బరిలో ఉంచారన్నారు. మహిళలంతా చైతన్య వంతులై బీఆర్ఎస్‌కే ఓటు వేసి నాగజ్యోతిని అధిక మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపించాలని శ్రీనివాస్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సమన్వయ కమిటీ సభ్యుడు భూక్యా దేవ్ సింగ్, డీసీసీబీ డైరెక్టర్ ఎర్రబెల్లి గోపాల్ రావు, బీఆర్ఎస్ నాయకుడు గై అశోక్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి

**PUBLIC NOTICE**

Under the instructions of my client M/s. Shriram Finance Limited Mulugu Branch. I issue the following notice to general public. My client intends to grant Loan to Keerthi Vijayalaxmi W/o Raju Resident of H.No. 3-91/3, Pasranagaram, Govindraopet by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if any one have any claims changes, Mortgages, Sale Agree-ments, Court Attachments, Court Disputes etc., shall be informed to the address mentioned below in writing within 05 Days from the date of this notice. Other wise later objections will not bind my client in this regard.

**SCHEDULE OF THE PROPERTY**

House with open place bearing GP H.No. 2-150 (Assessment No. 678) to an extent of 50.00 Sq.yds or 41.80 Sq.mts in Sy.No. 29/A/1 covered with plinth area of 450 Sq.fts of Ground floor and 450.00 Sq.fts of first floor in Sy.No. 29/A/1 situated at Pasra Rampur village, Govindaraopet Mandal of Mulugu District within the limits of Grampachayath Pasara village and SRO Mulugu is bounded by East: R & B Road Narlapur to Gundala, West: Forest Office, North: House of Mohammad Babu, South: House of Chitikesi Vani.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES,
H.No. 1-8-489, Haritha Residency, Balasamudram,
HANAMKONDA, Warangal. Cell: 9849365117

**PUBLIC NOTICE**

Under the instructions of my client M/s. Shriram Finance Limited Mulugu Branch. I issue the following notice to general public. My client intends to grant Loan to Marka Dhanalaxmi W/o Raghupathi Resident of H.No. 1-69/1, Katapuram Tadvai, Mulugu by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if any one have any claims changes, Mortgages, Sale Agree-ments, Court Attachments, Court Disputes etc., shall be informed to the address mentioned below in writing within 05 Days from the date of this notice. Other wise later objections will not bind my client in this regard.

**SCHEDULE OF THE PROPERTY**

House with open place bearing GP H.No. 1-69/1 to an extent of 535 Sq.yds or 447.32 Sq.mts covered with plinth area of 374 Sq.fts GP code: 577994 Assessment No. 85 situated at Katapuram village, Tadvai Mandal of Mulugu District within the limits of Grampanchayath Katapuram village and SRO Mulugu is bounded by East: House of Marri Laxmaiah, West: House of Gattu Mallaiah, North: Open place of Marri Muthaiah, South: R & B Road.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES,
H.No. 1-8-489, Haritha Residency, Balasamudram,
HANAMKONDA, Warangal. Cell: 9849365117

**PUBLIC NOTICE**

Under the intructions of my client M/s. Shriram Finance Limited Parkal Branch. I issue the following notice to general public. My client intends to grant Loan to Mogili Shyamala W/o Mahesh Resident of H.No. 2-110-1, Karkapally mandal, Ghanpur (M) by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if any one have any claims changes, Mortgages, Sale Agree-ments, Court Attachments, Court Disputes etc., shall be informed to the address mentioned below in writing within 5 Days from the date of this notice. Other wise later objections will not bind my client in this regard.

**SCHEDULE OF THE PROPERTY**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మండలం భూపాలపల్లి, గ్రామపంచాయతి కర్కపల్లి, మండల పరిషత్ ఘణపురం (ము), జిల్లా పరిషత్ వరంగల్, రిజిస్ట్రేషన్ జిల్లా వరంగల్, ఉప జిల్లా ములుగు ఏరియాకు చెందిన మౌ.జె. కర్కపల్లి గ్రామశివారులోని వార్డ్ నెం.4లో ఎ.సి.సి. రేకుల ఇల్లు, ఇ.నెం. 4-110 గల ఇంటికి సంబంధించిన ఖాళీస్థల విస్తీర్ణం: 182 చ.గ.లు లేక 152.17 చ.మీ.లు గలదు. కట్టుబడి విస్తీర్ణం: 350 చ.ఫీ.లు గలది. ఇట్టి ఆస్తికి హద్దులు: ఉత్తరం: 12 ఫీట్ల రోడ్, దక్షిణం: 12 ఫీట్ల రోడ్, తూర్పు: ఆర్ & బి రోడ్, పడమర: మొగిలి గట్టయ్య గారి ఇల్లు.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES,
H.No. 1-8-489, Haritha Residency, Balasamudram,
HANAMKONDA, Warangal. Cell: 9849365117